క్లుప్తంగా

చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ



భూదాన్‌పోచంపల్లి : అమరవీరుల స్థూపాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. ఆదివారం మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకుని అమరవీరుల స్థూపాల వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండా విష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, సీనియర్ నాయకుడు గూడూరు అంజిరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మల్లేశం, బాలరాజు, పాండు, జిల్లా కమిటీ సభ్యుడు గడ్డం వెంకటేశం, ముత్యాలు, జ్యోతి, బుచ్చిరెడ్డి, రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, జంగయ్య, యాదయ్య, అశోక్, ఆంజనేయులు, నర్సింహ, శ్రీను పాల్గొన్నారు.

రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే

సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దోనూరి నర్సిరెడ్డి అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో గుడిమల్కాపురం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న మన్నె బక్కారెడ్డి స్థూపం వద్ద తెలంగాణ సాయుధ పోరాట ముగింపు వారోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జీ.శ్రీనివాస్‌చారీ, బూరుగు కృష్ణారెడ్డి, పాషా, సైదులు, నర్సింహ, కృష్ణ, బాలయ్య, మోహన్, సంజీవరెడ్డి, అలివేలు పాల్గొన్నారు.

సాయుధ పోరాట యోధులకు నివాళులు

బీబీనగర్: తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గల సాయుధ పోరాట యోధుడు కొమ్మిడి కోదండ రామిరెడ్డి స్థూపానికి మాజీ ఎమ్మెల్యే నర్సింహరెడ్డి నివాళులర్పించారు. వెంకిర్యాల గ్రామంలో గల సాయుధ పోరాట యోధులైన గండమ్మ, యాదగిరిరెడ్డి స్థూపాలకు సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో పిట్టల శ్రీశైలం, జంగారెడ్డి, సత్తిరెడ్డి, నర్సింహ, బాల్‌రాజు, మల్లేశం, పాండు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెలంగాణ విముక్తి దివస్

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ విముక్తి దివస్‌ను నిర్వహించారు. తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందోజు శంకరాచారి, ఏర్పుల అర్జున్, ఎలిజబెత్, పద్మ, పల్లె లింగస్వామి, సుభాష్, చంద్రబోస్, నర్సింహ, కృష్ణారెడ్డి, రాములు, సతీష్, భిక్షం పాల్గొన్నారు.

'స్వచ్ఛతా హీ సేవ'పై అవగాహన ర్యాలీలు

బీబీనగర్: మండలంలోని రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామంలో ఆదివారం 'స్వచ్ఛతా హీ సేవ'పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీవాణి, సర్పంచ్ మంచాల రవికుమార్, సునీత పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, వంటేరు సువర్ణ, కర్రె వెంకటయ్య, కుండె పద్మ, మొగిలిపాక తిరుమల, బీమగాని రాములు, కవిత పాల్గొన్నారు.

పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

చౌటుప్పల్ : ప్రజలు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణ కేంద్రంలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు బండమీది మల్లేష్, ఎండీ బాబాషరీఫ్, శ్రీధర్‌బాబు, నాగరాజు, సైదులు, సుల్తాన్ రాజు, లక్ష్మణ్, వెంకటయ్య, బాలకృష్ణ, స్వామి, కామిశెట్టి భాస్కర్ పాల్గొన్నారు.

పోచంపల్లిలో స్వచ్ఛతా మానవహారం

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హే సాహి కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక టూరిజం పార్కు నుంచి చెరువు వరకు ఫ్లాగ్ రన్ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, కమిషనర్ కె. నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు గుండు మధు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, జల్ది నర్సింహ, సయ్యద్ అజ్జు, మేనేజర్ శ్రీనివాస్‌స్వామి, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్ పాల్గొన్నారు.

సభకు తరలిన నాయకులు

సాక్షి నెట్‌వర్క్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం తుక్కుగూడలో నిర్వహించిన విజయభేరి సభకు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వాహనాల్లో తరలివెళ్లారు. భువనగిరి నియోజకవర్గం నాయకుడు పచ్చిమట్ల శివ రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో 500 వాహనాల్లో సభ కు తరలివెళ్లారు.



సభకు తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ జాతీయ సమైక్యతా సంబరాలు

జిల్లావ్యాప్తంగా తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ, తహసీల్దార్, మున్సిపల్, పంచాయతీ కార్యాలయాలతో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



భువనగిరి : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే, నాయకులు



మోత్కూరు : జాతీయ జెండాకు వందనం చేస్తున్న చైర్‌పర్సన్ సావిత్రి



వలిగొండ : తహసీల్దార్ కార్యాలయం ఎదుట జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్ రెడ్డి



యాదగిరిగుట్ట : జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



ఆలేరురూరల్ : జెండాను ఆవిష్కరిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతిప్రవీణ్



భూదాన్‌పోచంపల్లి : జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ వీరాభాయి, తదితరులు



ఆత్మకూరు(ఎం): జాతీయ జెండాను ఎగుర వేస్తున్న తహసీల్దార్ అందాలు



మోటకొండూర్ : ఎంపీడీఓ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పైళ్ల ఇందిర



రాజాపేట : ఎంపీడీఓ కార్యాలయంపై జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ



అడ్డగూడూరు : జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ దర్శనాల అంజయ్య



రామన్నపేట : జాతీయజెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



గుండాల : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ తాండ్ర అమరావతి



యాదగిరిగుట్టరూరల్ : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



బీబీనగర్ : జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ సుధాకర్‌గౌడ్



సంస్థాన్ నారాయణపురంలో..



తుర్కపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో ..



బొమ్మలరామారం : ఎంపీడీఓ కార్యాలయంలో జెండావిష్కరణ చేస్తున్న ఎంపీపీ సుధీర్ రెడ్డి

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

వలిగొండ: గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వలిగొండ మండలంలోని గొల్లపెల్లిలో సీడీపీ నిధులు రూ.25లక్షలతో చేపట్టిన యాదవ, ముదిరాజ్, పద్మశాలి, రజక, వడ్డెర కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, సర్పంచ్ గూడూరు శివకాంత్ రెడ్డి, పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, సురకంటి వెంకట్‌రెడ్డి, తుమ్మల వెంకట్‌రెడ్డి, చిట్టెడి జనార్దన్‌రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, గూడూరు శ్రీధర్ రెడ్డి, ముద్దసాని కిరణ్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

భువనగిరి : మండలంలోని కూనూరు గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, సర్పంచ్ మురళీకృష్ణ గ్రామ శాఖ అధ్యక్షుడు పాశం మహేష్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, కరుణాకర్, నాగేంద్రబాబు, ప్రవీణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

తిరుగులేని రాజకీయ శక్తి బీఆర్‌ఎస్



కండువాలు కప్పుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట : సీఎం కేసీఆర్ అందిస్తున్న సుపరిపాలనతో తిరుగులేని రాజకీయ శక్తి బీఆర్‌ఎస్ దూసుకుపోతుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఆదివారం ఆత్మకూరు(ఎం) మండలం పోతిరెడ్డిపల్లి, రాజాపేట మండలం కాల్వపల్లి, తుర్కపల్లి మండలం గోగుల్‌గుట్ట తండ, ఆలేరు మండలం శర్బనాపురానికి చెందిన పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మల్లేష్‌గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, జెడ్పీటీసీ గోపాల్‌గౌడ్, సర్పంచ్ మాధవి మల్లేష్‌గౌడ్, సందిల భాస్కర్‌గౌడ్, అంగడి భిక్షపతి, భాస్కర్‌నాయక్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి

భువనగిరి : పట్టణంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎల్‌డీ స్క్రీన్‌లో విశ్వకర్మ యోజన పథకం ప్రారంభోత్సవాన్ని వీక్షించారు. అనంతరం విశ్వకర్మలను సన్మానించారు. అంతకు ముందు నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, పాశం భాస్కర్, ధనుంజయ్య, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, సీఎస్ రెడ్డి, పడమటి జగన్మోహన్‌రెడ్డి, నర్ల నర్సింగ్‌రావు, చందా మహేందర్ గుప్తా, ఉమా శంకర్‌రావు, మాయ దశరథ, కౌన్సిలర్లు బలరాం, జనగాం కవితా నర్సింహచారి, సుమ పాల్గొన్నారు. వండ్రంగి పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం కార్యాలయం వద్ద వడ్లకొండ ఉపేంద్రచారి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు వెంకటచారి, కృష్ణాచారి, రవికుమార్, బ్రహ్మచారి, ప్రతాప్‌చారి, చక్రపాణి, బాలాచారి, ఆంజనేయులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలోని పాతబస్టాండ్ ఆవరణలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విశ్వబ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో ఆదివారం విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భగవాన్ పూజ అనంతరం విశ్వకర్మ సంఘం జెండాను ఆవిష్కరించారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండలఅధ్యక్షుడు మారోజు అనంతచారి, వెంకటేశ్వరాచారి, పాండురంగాచారి, మాజీసర్పంచ్‌లు ఆకవరపు మధుబాబు, నర్సింహచారి, కె.శ్రీనివాసాచారి, వెంకటాచారి, కొల్లోజు నర్సింహచారి, మారోజు రాఘవాచారి, సైదాచారి, దశరథాచారి, బాబుచారి, సత్యనారాయణ, భూషణం, శశి, నరేష్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఆదివారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ కేంద్రంలో జాతీయ రహదారిపై బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసోజు భిక్షమాచారి, పంతంగి మధనాచారి, కిషోర్ శ్రీనివాస్‌చారి, సంతోష్‌కుమార్, పగిడోజు శశిభూషణ్‌చారి, ముటకుల్లోజు శ్రావణ్‌కుమార్‌చారి, రాజుచారి, మలాచారి, చొల్లేటి లక్ష్మీనారాయణ, నాగేష్‌చారి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఆదివారం విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో జాతీయ విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు చేపూరి వీరారాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు చొదరిమెట్టు భిక్షపతిచారి, రమేశ్‌చారి, ఆనంద్‌చారి, యాదగిరిచారి, చంద్రశేఖర్, భానుచారి, ప్రభాకరచారి, ప్రణక్షరిచారి, కృష్ణమాచారి, స్వామిచారి, బాబుచారి, సత్యనారాయణచారి, నాగేశ్వరచారి, ముత్యాలుచారి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

గొర్రెల పంపిణీ

గుండాల : గొల్లకుర్మల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి ప్రభుత్వం నుంచి మంజూరైన 18 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చిందం వరలక్ష్మి, రేఖ, కుంచాల సుశీల, డాక్టర్ ప్రత్యూష, ఖలీల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా మల్లేష్

చౌటుప్పల్ : అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల పరిధిలోని పంతంగి గ్రామానికి చెందిన చినుకని మల్లేష్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్యయాదవ్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలుకల శ్రీనివాస్, నల్ల పర్వతాలు, నల్ల గణేష్, సతీష్, బోదాసు శంకర్ పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవకురాలు గోవింద్ థెరిస్సా మృతి

అడ్డగూడూరు: మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవకురాలు గోవింద్ థెరిస్సా(80) ఆదివారం మృతిచెందారు. గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆమె వ్యాయామ ఉపాధ్యాయురాలిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. గోవింద్ థెరిస్సా మృతితో ధర్మారం గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు.

మర్యాలలో బోనాల పండుగ

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామంలో ఆదివారం ఈదమ్మ, పోచమ్మ అమ్మవార్ల బోనాల మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు తూంకుంట గణేష్, రమేష్, కేశ నాగులు, భాస్కర్, అనిల్, రామ్ లక్ష్మణ్, వినోద్, హరికృష్ణ, సాయికుమార్, ఈశ్వర్, వినయ్ పాల్గొన్నారు.

ఘనంగా నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, ఉబ్బు వెంకటయ్య, శ్రీధర్ బాబు, ఊడుగు వెంకటేశం, ఊడుగు యాదయ్య, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, సైదులు పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, మండల అధ్యక్షుడు తాటిపాముల శివకృష్ణగౌడ్, డోగిపర్తి సుభాష్, వనం అంజయ్య, మల్లికార్జున్, సైదులు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సోమన్న, వెంకన్న, బీరుమల్లు, శంకర్‌రెడ్డి, సోమిరెడ్డి, కుమార్ పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

భువనగిరి : మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని రైతు బజార్ వద్ద గూడూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, కౌన్సిలర్ నల్లమాస సుమవెంకటేశ్వర్లు, రాకేష్, నగేష్, సుమన్, కోటేష్, రాము పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో..

పట్టణంలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పట్టణ సీఐ సుధీర్ కృష్ణ, ఆకుల రమేష్, మంచాల ప్రభాకర్, రవీందర్, చందా మహేందర్‌గుప్తా, చంద్రశేఖర్, సత్యనారాయణ, శ్రీనివాస్, రాములు,ఋషికేష్, మనోహర్, నర్సింగ్‌రావు, వెంకటేశం, లక్ష్మయ్య, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు. 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ , రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన రహదారి పక్కన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్ శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, ఆగేశ్వరరావ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో కిరాణం వ్యాపారి విడెం విష్ణు ఆధ్వర్యంలో ఆదివారం మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మబోధి యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ అధ్యక్షుడు సీత భాస్కర్, చింతకింది కిరణ్, కేమ విష్ణుమూర్తి, కొండమడుగు మల్లేశ్, కడవేరు చంద్రశేఖర్, సీత కృష్ణ, సైకిలాబ్, పరమేశ్, రాజు, రాజశేఖర్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని టైగర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పంజాల సురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యలక్ష్మిశ్రీనివాస్, వార్డు సభ్యులు ప్రవీణ్, రఘు పాల్గొన్నారు.



భువనగిరి : మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న గూడూరు నారాయణరెడ్డి

చౌటుప్పల్ : మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రియాంక ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ శ్వేతప్రియాంక, మూల సుధీర్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కటకం ప్రశాంత్, కొసనం రాంరెడ్డి, దాచేపల్లి ప్రకాష్, గోశిక కరుణాకర్, రమేష్, ఆంజనేయులు, శ్రీనివాస్‌చారి, వెంకటేశం పాల్గొన్నారు.

వలిగొండ : మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బాశెట్టి శ్రీధర్ శ్రీదేవి దంపతుల సౌజన్యంతో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రణవ్‌నాథ్ , మంజునాథ్, పోకల రమేష్, అప్పిశెట్టి సంతోష్ , బాశెట్టి కృష్ణమూర్తి, మనోహర్, బాదం పాండు, సువ్వుల శ్రీను, చీకటిమల్ల రాజు, బెలిదే లవకుమార్ ,కుశ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, ఎంపీఓ మాలిని, ఎంపీటీసీ ఈదమ్మ, పాచ్యా నాయక్, జ్ఞాన ప్రకాష్ రెడ్డి, కుర్మిండ్ల ఈశ్వర్ గౌడ్, జూపల్లి భరత్ పాల్గొన్నారు.



మోత్కూరు : మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ రచ్చ కల్పన

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో సహస్ర వేదిక సమితి ఆధ్వర్యంలో ఆదివారం సర్లోనిగూడెం గ్రామానికి చెందిన కళ్లెం విజయ్‌రెడ్డి సహకారంతో మట్టి విగ్రహాలును పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమితి ఫౌండర్ అరుణ్‌సాగర్, శ్రవణ్‌కుమార్, శ్రీకాంత్, ప్రశాంత్‌రెడ్డి, వెంకటేశం, యాదగిరి(సూర్య), ప్రదాఫ్, శివ పాల్గొన్నారు.

మోత్కూరు : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని మండల పరిషత్ అధ్యక్షురాలు రచ్చ కల్పన అన్నారు. ఆదివారం మట్టి గణపతి విగ్రహాలను ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, మండల పంచాయతీ అధికారి ఎం.డీ.రవూఫ్అలీ, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, లక్ష్మినర్సింహ్మరెడ్డి, కె.యాకుబ్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మణాచారి, రమేష్, కె.సోంమల్లు, రాంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నరేష్, ఏపీఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

భువనగిరి : పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసరి మల్లేశం, పాశం భాస్కర్, ధనుంజయ్య, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, కృష్ణ, సీఎస్‌రెడ్డి, నర్సింగ్‌రావు, చందా మహేందర్ గుప్తా, ఉమాశంకర్‌రావు, దశరథ, కౌన్సిలర్లు బలరాం, జనగాం కవితా నర్సింహ చారి, సుమ, నాయకులు కోటేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండలవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, దాసోజు భిక్షమాచారి, కాసుల వెంకటేశం, గోవర్ధన్‌రెడ్డి, రాజపేట అశోక్, పిల్ల బుచ్చయ్య, అయిలయ్య, అమృతం దశరథ, రంగయ్య, గణేష్, వెంకటేష్, లింగస్వామి, శ్రీహరి, వెంకటేశం, శివశంకర్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బద్దం యాదయ్య, గుండు రాజు, వీరమళ్ల జంగయ్య, వెంకటేశం, ప్రదీప్, రాజు, మంజునాద్‌రెడ్డి, సాయి పాల్గొన్నారు.



భువనగిరి : జెండాను ఆవిష్కరిస్తున్న పీవీ శ్యాంసుందర్‌రావు

తుర్కపల్లి: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. బీజేపీ కార్యాలయం ఎదుట జాతీయ పతాకాన్ని మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడాల వనితశ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి రాజ్‌కుమార్‌గౌడ్, ఆకుల రమేశ్, నర్సింహులు, శ్రీనివాస్, ప్రవీణ్, మల్లేశ్, రాగుల శేఖర్, భాస్కర్, ఎల్లేశ్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని రేణికుంట గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చింతలపురి రాంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూర్గు శేఖర్‌రెడ్డి, మాధవులు, బండి సిద్దులు, పబ్బోజు శ్రీధర్, ఇమ్మడి ఓమ్‌ప్రకాష్, ఆడెపు బాలకృష్ణ, కర్రె శ్రీశైలం, బూర్గు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

చౌటుప్పల్ : రాష్ట్ర అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, మాజీ సర్పంచ్ సుర్వి మల్లేష్‌గౌడ్, పర్నె శ్రీధర్‌రెడ్డి, బీమగోని మల్లేశం, సుర్వి అంజయ్య, ముద్దం నర్సింహ్మ, అంతటి వెంకటేశం, పందుల మణికుమార్, గంజి విజయ్, సుర్వి రవికిరణ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్షరాన్ని ఆయుధంగా మలుచుకోవాలి

భువనగిరి : సమసమాజ నిర్మాణం కోసం కవులు తమ అక్షరాన్ని ఆయుధంగా మలుచుకోవాలని ప్రముఖ కవి వడ్లూరి అంజనేయ రాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని వివేరా హోటల్‌లో సమరసత నల్లగొండ విభాగ్ ఆధ్వర్యంలో జరిగిన కవి సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా సుమారు 40 మంది కవులు కవితా గానం చేశారు. ఈ సందర్భంగా చింతా ముత్యాలరావు, ఉప్పల పద్మ, మండల స్వామిచ సీలా అలివేలను సమరసత సాహిత్య పురస్కారాలతో సత్కరించారు. బండిరాజుల శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పోరెడ్డి రంగయ్య, పెసరు లింగారెడ్డి పాల్గొన్నారు.